నాటిక

# నిగళనాదం

## పాత్రలు:

ఖైదీ
మానవుడు
వృద్ధుడు
కమ్మరి

★

**శ్రీ దివ్యప్రభాకర్**

గంటలు: (గూరాన రెండు కొట్టారు)

తుపాకిదెబ్బలు: (అవిరామంగా వినిపిస్తున్నై.)

కుక్క: (తెగ మొరుగుతోంది దగ్గరగా, తీవ్రంగా.)

మానవుడు: (మెల్లమెల్లగా దగ్గరకు వస్తున్నాడు.)

కుక్క: (పిచ్చిగా మూలిగింది.)

మా: ఛా, ఛా, ఛా, (కుక్కను నిలుపుతున్నాడు) రావూ? హు! పోనీ, పోనీలే, రాకు నువ్వూ మానవ హృదయాన్ని పసిగట్టావూ? విశ్వాసహీనులని తెలిసిపోయింది గావును.

కు: (మూలిగింది)

మా: ఊ! అవునంటున్నావా? (నీరసంగా నవ్వి) మానవభాష కూడా తెలుసునన్నమాట!

గొలుసులు: (సమీపిస్తున్న గలగలలు)

మా: ఎవరని?

గొ: (పెద్ద గొంతుకే, కానీ గద్గదస్వరంగా జలజలమంటూ మాట్లాడుతున్నాడు) నేను, నేను ఖైదీని.

మా: (నవ్వి) ఖైదీ, ఖైదీ ఎవరిని నువ్వు?

ఖైదీ: నేనే! జైల్లోంచి పారిపోయొచ్చాను.

మా: రారా, కూర్చో! చాలా కష్టపడ్డావు. ఎత్తైన ప్రహరీ గోడలు, తుపాకులతో తిరిగే సిపాయిలు, మధ్య మధ్య వచ్చే ఇనస్పెక్టర్లూ—వాళ్ళను దాటి వచ్చావ్. చాలా కష్టం, అవునా?

ఖైదీ: అవును! చాలా కష్టపడ్డాను. ప్రహరీగోడ మీదనుంచి చెట్టెక్కి దిగాను. గొలుసులు చప్పుడు కాకుండా గుడ్డపీలికలు—ఇప్పటికి నాలుగు నెల్లనుంచీ పోగుచేసి—గొలుసులకు చుట్టాను. ఎంత కష్టమైన పని అది. అయినా అవి నోరు మూసుకోలేదు. ఇంతకూ నన్నెవరూ చూడనే లేదు.

మా: ఏం పనిమీద వచ్చావ్?

ఖైదీ: ఏం లేదు. చీకట్లో, తేమలో, పేర్లు తెలియని పురుగుల్లో బ్రతకలేక వచ్చేశా. అక్కడ బ్రతకటంకంటే ఇక్కడ చావటం మేలు.

మా: పాపం! నీ మెదడు చీకట్లో ఇరుక్కుపోయినట్టుంది. నువ్వు విడిచివచ్చిన ఆ నాలుగు గోడల మధ్యప్రదేశంకంటే ఇక్కడ ఏం సుఖం కోసం వచ్చావ్?

ఖై: అవును. సుఖంకోసమే వచ్చాను. సంవత్సరాల తరబడి ఆ కుళ్ళులో బ్రతకలేను. వాళ్లు నన్ను చంపవలసింది. చావును నేను ఆనందంగా ఆహ్వానిస్తాను. కానీ ఆ వెనక బ్రతుకు బ్రతకలేను.

మా: (నవ్వి) చచ్చిపోవడానికి వచ్చావన్నమాట?

ఖై: అవును.

మా: చావుకు ముందు ఒక్కసారి ప్రకృతి సౌందర్యాన్ని, ప్రపంచపు పోకడనూ, భార్యాబిడ్డల్నీ కళ్ళారా చూద్దామని వచ్చావా?

ఖై: హు! భార్యాబిడ్డలూ........

మా: ఏం? ఎవరూ లేరా?

ఖై: (నిబ్బరంగా) లేరు. ఒకప్పుడుండేవారు.

మా: ఒకప్పుడు!........ఒకప్పుడు నాకూ ఉండేవారు. ఒకప్పుడు నేను లక్షాధికారిని. అంతా ఇప్పుడు అనంతంలో కలిశారు. హు! పోనీ.... పెద్ద బరువు దింపినట్టే!

మౌనం: (క్షణం)

కుక్క: (మెల్లగా మొరుగుతోంది)

మా: అయితే ఎందుకొచ్చావ్?

ఖై: నన్ను అక్కడ చంపగల మనుషులూ, వస్తువులూ లేక.

మా: నువ్వు చాలా పొరపడ్డావు. సర్కారు అధికారంలో ఉండే ఆ కొద్ది ప్రదేశంకంటే ఏ తైనా నేలైనా లేని ఈ విశాల ప్రపంచంలో పడ్డావు. ఇక్కడ చావటం ఇంకా కష్టమన్న సంగతి తెలియదూ?

ఖై: కానీ దూరపు కొండలు నునుపు. ఇక్కడ మృత్యువును ప్రసాదించగల సాధనాలు ఎన్నిటినో ఊహించుకుని వచ్చాను. కనీసం అవేవీ దొరక్కపోయినా పోలీసులకు మాత్రం దొరికిపోతాను. ఈసారి వాళ్ళు నన్ను క్షమించరు. చంపేస్తారు. కావలిస్తే నేను చావటంకోసం ఇక్కడ ఎవరినైనా చంపేస్తాను. అప్పుడు నా మృత్యువు ఎంత దగ్గరకొస్తుందో అర్థమైందా?

మా: నువ్వు ఆలోచించనే లేదు. నీ అదృష్టం బాగుండకపోతే చంపేందుకు నీకు ఎవరూ దొరకరు. అనవసరంగా అందమైన, ఏ కాంతిమైన చిన్న ఖైదు వదిలి యీ పెద్ద ఖైదులోకి—అనంతం, అనూహ్యం అయిన—ఇక్కడికి కొచ్చావ్. ఏం మంచిపని?

ఖై: హు! నా బాధ యీ ప్రపంచంలో ఎవరికీ అర్థంకాదు.

మా: ఎవరైనా తీరిగ్గా వుంటేగా ఇతరుల బాధలు అర్థం చేసుకునేందుకు.

ఖై: నేను ముందు ఈ గొలుసుల్ని ఒదిలించుకోవాలి. ఏమైనా ఉపాయముందా?

మా: దేనికైనా శృంఖలాలు త్రెంపగల శక్తి వున్నప్పుడు హు, యీ యినుప గొలుసులు ఒక కష్టమైన పనా?

ఖై: అయితే దారిచూపు.... వెళ్తాలి.

మా: చాలా త్వరపడుతున్నట్టున్నావు. చూడు ఆ కుక్కను.

కుక్క: (కుయ్ కుయ్ మంటూంది.)

మా: అది మానవుల్ని సమీపించదు. వాళ్ళ వాగ్దానాలూ, వాత్సల్యాలూ నమ్మదు. అసలు దేనికీ మానవులమీద ఆధారపడదు. నువ్వు జీవితంమీద మమత పెంచుకోడానికీ, తెంచుకోడానికీ కూడా ఇతరులమీద ఆధారపడి వున్నావు.

ఖై : ఏమైనా సరే, గొలుసులు తెంచుకుని ప్రొద్దుపొడిచేసరికి జనంలో కలిసి పోవాలి.

మా : సరే నీ ప్రయత్నంలో నువ్వుండు. నేను ఇక వెలుగును చూడకూడదనుకుని వచ్చాను. ఆ కర్తవ్యాన్ని నెరవేర్చుకుంటాను.

ఖై : అంటే?

మా : అంటే?....చూడూ ఆ నల్లకుక్కను ....ఎందుకూ అలా డొక్కలు ఎగరేస్తుంది? దాని పళ్లు చూడు....ఎలా చూపిస్తోందో! ఎందుకో?

ఖై : పిచ్చికుక్కేమో!

మా : అయినా కావచ్చు. దాన్ని అందరూ కలిసి పిచ్చిదాన్ని చేశారు. అది కూడా ఇక ఏ వెలుగునూ చూడదల్చుకున్నట్టు లేదు.

కుక్క : (మెల్లిగా, బాధగా మూలుగుతుంది.)

ఖై : అదే చచ్చేట్టుంది!

మా : అవును. అది ఈ జీవితగమ్యాన్ని తెలుసుకుంది. ఎప్పటికైనా ఆ గమ్యాన్ని సమీపించక తప్పదని తెలుసుకుంది. అందుకనే పోతోంది.

ఖై : చావంటే దానికి భయం లేకపోలేదు. అందుకే ఆశగా చుట్టూ చూస్తోంది సహాయం కోసం పాపం!

మా : సహాయంకోసం చస్తే అయ్యిండదు. ఇదుగో దూరంగా ఆ మంట చూశావా? అదే కమ్మరి కార్ఖానా. అక్కడికెళ్లు. బహుశా నీ శృంఖలాలు విడిపోవచ్చు వాళ్లు కరుణిస్తే.

ఖై : కరుణిస్తారు. ఎందుకు కరుణించరు? నా చరిత్ర చెప్తాను. దాన్ని వింటే ఎవడైనా సరే కన్నీళ్లు పెట్టుకుని నాకు సహాయం చెయ్యవలసిందే!

మా : నీమీద నీకంత నమ్మకముంటే చిరకాలం జీవించు. వెళ్లు....కుక్కను తొక్కకు ........కరిస్తే ఆ పిచ్చి నీకు ప్రాప్తించవచ్చు. (దగ్గు)

ఖై : (నడుస్తూంటే గొలుసుల ధ్వని, బరువుగా.)

దగ్గు : (దూరమౌతోంది.)

కుక్క : (ఏడుస్తోంది)

సుత్తిదెబ్బలు : (సమీపిస్తున్నై,

కఠిన స్వరం : (కొద్దిదూరంగా) ఎవరా వచ్చేది?

కుక్క : (ఏడుస్తోంది)

క : (దగ్గరగా) మాట్లాడవేం? ఎవరూ వచ్చేది?

ఖై : నేను....నేను....

వృ : హుం! కనిపించటంలా! పారిపోయి వచ్చిన ఖైదీ.

క : ఎందుకూ?

ఖై : బాబూ! నా కష్టగాథ వినండి.... నేను........

క : ఏమీ వినక్కర్లా. మాకు తెలుసు.

వృ : నాయనా! నీలాంటి వ్యక్తుల కథలు మేం చాలా విన్నాం. దయచేసి వెళ్లు.

ఖై : అది కాదండీ ఈ గొలుసులు కాస్త తీసివేస్తిరా జీవితాంతం ఋణపడివుంటాను. కావలిస్తే మీ దగ్గర కష్టం చేస్తాను. మీతో పాటు చెమటోడుస్తాను.

క : చెమట ఓడ్చగల ఓర్పే వుంటే అక్కడే వుండలేకపోయావ్? మేం మీరెంత దూరంగా పోతున్నా మీరు మమ్మల్ని వెతుక్కుంటూ వస్తున్నారు.

ఖై : బాబూ! దయవుంచండి! తెల్లారేసరికి ఎక్కడికైనా పోతా....

వృ : చూడు నాయనా! మేము ఈ కార్ఖానాతోనే జీవిస్తున్నాం. సంసారం పెద్దది. రాత్రిళ్ళూ, పగళ్ళూ కూడా కష్టపడితే గానీ అందరి కడుపులూ నిండటంలేదు. మమ్మల్ని ఇలా జీవించనీ.... వెళ్లు నాయనా, వెళ్లు.

ఖై : బాబూ! నేను రావటం ఎవళ్ళూ చూళ్ళేదు. నన్నెవరూ వెంబడిస్తూ రావటం లేదు....మీ దయ. ఈ బంధాలు తెంపితిరా పక్షిలా ఎగిరిపోతా........మీ మీద కేమీ రాకుండా పోతా....బాబూ!

క : చెప్పేది నీక్కాదూ! ముందిక్కణ్నుంచి వెళ్ళు. మా ప్రాణాలమీదికి తేకు. వెళ్లు.

వృ : నాయనా! ఇదివరకు మేము ఆ వీధిలో ఉండేవాళ్ళం. జైలు గోడకు దగ్గరగా వుందని లేచిపొమ్మన్నారు. జారిపోతే పారిపోయే నేరాలన్నీ మామీద కొస్తాయన్నారు. ఏం చేస్తాం. (నిట్టూర్చి) నాలుగూ చేత్తో పట్టుకొని లేచి చక్కా వచ్చాం. మాపాట్లు దేవుని కెరుక. (మళ్ళీ నిట్టూర్చుతాడు)

క : ఇవన్నీ ఎందుకు చెప్పవయ్యా! తప్పు చేసినవాడివి శిక్ష అనుభవించడానికింత కష్టమెందుకు?

ఖై : కష్టంలేదు బాబూ! కష్టంలేదు, తప్పు చేశాను. తప్పని తెలుసుండే చేశాను. నన్ను చంపుతారనుకున్నాను—కానీ చంపలేదు.... ఆ కొండరాతి గోడల్లో జీవించటం యమయాతన కంటే కష్టంగా వుంది. బాబూ.... మీకు పుణ్యముంటుంది. నన్ను చంపండి. లేకపోతే యీ గొలుసులు తీసెయ్యండి. అంతా మీచేతుల్లో పెట్టాను.

వృ : చూడూ! నువ్వు చెప్పిన రెండూ ప్రాణాలు తీసేవే! కానీ మేము అప్పుడే చావును కోరటంలేదు. ఒకవేళ చావాలని వున్నా అది మనం ఎప్పుడు రమ్మంటే అప్పుడు వచ్చేది కాదని నమ్ముకుని వున్నాం. ప్రపంచం అంతా ఎప్పుడూ చావాలనే కోరుకోరు.... నాయనా! మావల్ల కాదు....వెళ్లు బాబూ, వెళ్లు. ఎవరైనా చూసి మా పీకలమీదికి రాకముందే వెళ్లు.

ఖై : (నిరాశగా) బాబూ........

దగ్గు : (దూరంగా, పెద్దగా)

కుక్క : (రాగంతీస్తూ ఏడుస్తోంది)

సుత్తిదెబ్బలు : (మళ్ళీ సాగినై)

ఖై : నేను చచ్చిపోతా, నేను చచ్చిపోతా. అప్పుడైనా మీకు దయ కలగదా? నా శవాన్ని తీసుకుపోయేప్పుడైనా ఈ గొలుసులు తీసెయ్యరా? (బిగ్గరగా అరుస్తాడు) నేను చచ్చిపోతా.

దూరంగా మానవుడు : (పెద్దగా అగ్నిపర్వతం పగిలినట్లు నవ్వుతూంటాడు. మధ్యలో చచ్చేదగ్గు ముంచుకొస్తుంది)

కుక్క : (బిగ్గరగాం శోకాలు పెడుతూంటుంది.)

ఖై : (గొలుసుల చప్పుడు సరుగెడుతున్నట్లు సూచిస్తోంది.) చావాలి, నేను చావాలి.

దగ్గు, కుక్క ఏడ్పు : (సమీపిస్తాయి)

మా : శృంఖలాలు తెంపుకున్నావా?

ఖై : (గొలుసుల ధ్వని సమీపించి ఆగుతుంది) అక్కర్లేదు.... నేను గొలుసుల్నుంచి తప్పించుకుని పారిపోవాలనే ఉద్దేశాన్ని మార్చుకున్నా. నేను చచ్చిపోతా.

మా : (దగ్గు ఆపి ఆయాసపడుతూ) చావలేవు, అది నీ చేతకానిపని.

ఖై : ఏం? ఇక నువ్వు వెలుగు చూడనన్నావు కాదూ?

మా : అవును, అన్నాను.

ఖై : అయితే, నా వెలా చస్తావు?

మా : నేను చావగలను. చావును ప్రతికరణశుద్ధిగా ఆహ్వానిస్తున్నాను.

ఖై : కాదు........నువ్వేదో మందు తిని వుంటావు. నాక్కూడా దాన్నివ్వు నేనూ నీతోపాటే ఇక్కడే చచ్చిపోతా....ఇప్పుడే! ....ఇవ్వు.

మా : (నీరసంగా నవ్వి, ఒకసారి దగ్గి, వచ్చే దగ్గును ఆపుకుని) హుఁ! మందు! మందు దేనికి?....చావు ఎల్లప్పుడూ మన చుట్టూ

(మిగతా 64 వ పేజీలో)